ధర్పల్లిలో అకాలవర్షం.. తడిసిన ధాన్యం

ధర్పల్లిలో తడిసిన ధాన్యం కుప్పలు

ధర్పల్లి, అక్టోబర్ 5 : మండలంలో శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయింది. ముందుగా వేసిన వరి పంటలను రైతులు కోతలు ప్రారంభించి ఆరబోశారు. మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాల ఎదురుగా ఖాళీ స్థలంలో ఆరబోసిన ధాన్యం వర్షం కారణంగా తడిసిపోయింది. కొందరు రైతులు అప్రమత్తమై ధాన్యం కుప్పలు తడవకుండా టార్పాలిన్లు కప్పారు. పలువురు రైతులకు చెందిన ధాన్యం తడిసిపోగా.. చేతికి వచ్చిన ధాన్యం తడవడంపై ఆందోళన చెందారు. ప్రభుత్వం త్వరగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు.

ఘనంగా వెంకటస్వామి జయంతి

జయంతి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులు

కంఠేశ్వర్/ వినాయక్‌నగర్ / సుభాష్‌నగర్/మోర్తాడ్, అక్టోబర్ 5 : కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతిని కలెక్టరేట్‌లో శనివారం అధికారికంగా నిర్వహించారు. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్.. వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్, జిల్లా యువజన క్రీడల అధికారి ముత్తెన్న పాల్గొన్నారు. జిల్లాకేంద్రంలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో వెంకటస్వామి జయంతిని అనదపు డీసీపీ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అదనపు డీసీపీ శంకర్‌నాయక్, ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, పీసీఆర్ సీఐ శ్రీనివాస్, ఆఫీస్ సూపరింటెండెంట్లు శంకర్, బషీర్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు సిబ్బంది వెంకటస్వామి చిత్రపటానికి నివాళులర్పించారు. డీఐజీ జోన్-2 కార్యాలయంలో కూడా వెంకట స్వామి జయంతిని కార్యాలయ మేనేజర్ రాజాప్రసాద్,సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో వెంకటస్వామి జయంతి నిర్వహించారు. సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డి, డిప్యూటీ లైబ్రేరియన్ రాజారెడ్డి, నరేశ్ రెడ్డి, తారకం, రాజేశ్వర్, శ్రీనివాస్, అభిలాష్, భాగ్యలక్ష్మి, మధు పాల్గొన్నారు. గడ్డం వెంకటస్వామి జయంతిని కమ్మర్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో, పోచంపాడ్ జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజశ్రీనివాస్, ఏపీవో విద్యానంద్, అమృత్, ఇంజనీర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

10న ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో దశమి మహోత్సవం

సుభాష్‌నగర్, అక్టోబర్ 5 : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ -ఇందూరు శాఖ ఆధ్వర్యంలో ఈనెల 10న ఉదయం 7.30 గంటలకు హరిచరణ్ మార్వాడీ విద్యాలయంలో విజయదశమి మహోత్సవం నిర్వహించనున్నట్లు నగర ప్రతినిధి అర్గుల సత్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘ్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

12న ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో..

సుభాష్‌నగర్, అక్టోబర్ 5 : జిల్లాకేంద్రంలో ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో ఈనెల 12న సాయంత్రం 4 గంటలకు దసరా వేడుకలు నిర్వహించనున్నట్లు ఆచార్య వేదమిత్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓం ద్వయంతో గుర్రంపై ఆర్యసమాజం నుంచి గణపతుల బావి వద్దకు శోభాయాత్ర ఉంటుందని తెలిపారు.

జెన్‌కో ఉద్యోగుల నిరసన

మోర్తాడ్, అక్టోబర్5: రామగుండంలో సింగరేణి, జెన్‌కో భాగస్వామ్యంతో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పోచంపాడ్ జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రం వద్ద జెన్‌కో ఉద్యోగులు భోజన విరామసమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి శనివారం నిరసన తెలిపారు. విద్యుత్ జేఏసీ నాయకులు రఫీక్, సతీశ్, భరత్ మాట్లాడుతూ... రామగుండంలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని జెన్‌కో ఆధ్వర్యంలోనే నిర్మింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జెన్ కో ఉద్యోగులు శ్రీనివాస్, శ్రీకాంత్, వేణుగోపాల్, గంగాధర్, నితిన్‌సింగ్ మోహన్, ప్రవీణ్, మంజుల, శృతిమ, గ్రీష్మ, మేఘన, నవనీత, సింధూజ, వినోద్ ప్రభాకర్, సురేశ్ పాల్గొన్నారు.

బోధన్ వీడీసీ అధ్యక్ష పదవికి మూడు నామినేషన్లు

శక్కర్‌నగర్, అక్టోబర్ 5: బోధన్ పట్టణ గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నికల్లో భాగంగా శనివారం నామినేషన్ల ప్రక్రియ నిర్వహించారు. ముగ్గురు అభ్యర్థులు గంగాధర్‌రావు పట్వారీ, రుద్ర సత్యనారాయణ, కర్నె హన్మంత్‌రావు నామినేషన్లు దాఖలుచేశారు. ఈ వివరాలను వీడీసీ ఎన్నికల నిర్వహణ కమిటీ ప్రధానాధికారి ఈరాపురం పోశెట్టి, కమిటీ సభ్యులు ఎంబెల్లి శంకర్, బత్తిన సాయిలు, పురాణే అజయ్‌కుమార్, లోల శంకర్ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. గ్రామాభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి పదవికి ఆరుగురు, కోశాధికారి పదవికి ఏడుగురు, రెండు ఉపాధ్యక్ష పదవులకు ఐదుగురు, రెండు సంయుక్త కార్యదర్శి పదవులకు ఆరుగురు నామినేషన్ దాఖలుచేశారని తెలిపారు. నామినేషన్ల స్క్రూటినీ ఆదివారం నిర్వహిస్తామని, ఈ నెల 9న పోలింగ్ జరుగతుందని ప్రకటించారు. అధ్యక్ష పదవికి ఎన్నిక ఏకగ్రీవం చేసేందుకు చివరివరకూ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

అన్నపూర్ణే నమోస్తుతే

బోధన్ పట్టణం తట్టికోట్‌లో ఊరేగింపు ..

కోటగిరిలో మండపం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

పొతంగల్‌లో..

సుభాష్‌నగర్/ ధర్పల్లి/ ఇందల్వాయి/ కోటగిరి/ సిరికొండ/ పొతంగల్/శక్కర్‌నగర్/రెంజల్, అక్టోబర్ 5 : దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా దుర్గామాత మండపాల్లో పూజలు కొనసాగుతున్నాయి. మూడో రోజు జగన్మాతను మహాలక్ష్మి, అన్నపూర్ణాదేవి, చంద్రగంట రూపాల్లో అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. జిల్లాకేంద్రంలోని పద్మానగర్‌లోని దుర్గామాతను మహాలక్ష్మీదేవిగా అలంకరించి సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు. గాయత్రీమాత ఆలయంలో అమ్మవాని అన్నపూర్ణాదేవిగా అలంకరించి అల్లంగారెలు, పులిహోర నివేదించారు. జిల్లాకేంద్రంలోని అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ధర్పల్లి మండలంలోని సీతాయిపేట్‌లో గాంధీచౌక్ వద్ద ఏర్పాటు చేసిన మండపంలో మాలధారులు ప్రత్యేక పూజలు చేశారు. ఇందల్వాయి మండల కేంద్రంలోని మండపం వద్ద అన్నదానం చేశారు. కోటగిరి మండలకేంద్రంలోని మండపం వద్ద 130 మంది ముత్తైదువులకు చీరలు, గాజులు, పసుపు, కుంకుమను కోటగిరికి చెందిన పారిశ్రామికవేత్త మాశెట్టి నర్సయ్య - యోగిత దంపతులు అందజేసి, పూజలు చేశారు. సిరికొండ మండలంలోని తాళ్ల రామడుగు, చీమన్‌పల్లిలో మండపాల వద్ద పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. పొతంగల్‌లోని వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద పీహెచ్‌సీ వైద్యుడు కరణ్, ఆయుష్ వైద్యాధికారిణి రాధిక పూజలుచేశారు. బోధన్ పట్టణంలోని తట్టికోట్‌లో శ్రీ మాత్రే దుర్గాదేవి మండపం వద్ద నిత్య పూజలతో పాటు, సాయంత్రం అమ్మవారి చిత్రపటంతో మహిళలు మంగళహారతులతో ఊరేగింపు నిర్వహించారు. రెంజల్ మండలంలోని పలు గ్రామాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి.

జిల్లాకు చేరిన సీఎం కప్ క్రీడల టార్చ్ రిలే

ర్యాలీలో పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు, క్రీడాకారులు, అధికారులు

కంఠేశ్వర్, అక్టోబర్ 5 : క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్-2024 క్రీడా పోటీల టార్చ్ రిలే శనివారం సాయంత్రం నిజామాబాద్‌కు చేరుకున్నది. జిల్లా కేంద్రంలోని పూలాంగ్ చౌరస్తా వద్ద పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ టార్చ్ రిలేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చేపట్టిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో క్రీడాకారులు, ఇటీవల శిక్షణ పూర్తిచేసుకున్న పోలీస్ సిబ్బంది, క్రీడా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ పూలాంగ్ చౌరస్తా నుంచి పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు కొనసాగింది. అంతర్జాతీయ బాక్సింగ్ క్రీడాకారుడు హుస్సాముద్దీన్, జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి ముత్తెన్న, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి, కార్యక్రమ రాష్ట్ర సమన్వయకర్త మధు, అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

టీజీవో జిల్లా అధ్యక్షుడిగా అలుక కిషన్ ఏకగ్రీవ ఎన్నిక

ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

ఖలీల్‌వాడి, అక్టోబర్ 5 : జిల్లాకేంద్రంలోని టీఎన్జీవోస్ భవన్‌లో టీజీవో నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ముఖ్యఅతిథిగా జేఏసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలురూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షుడు శ్యాం హాజరై మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడిగా అలుక కిషన్, అసోసియేట్ అధ్యడిగా డాక్టర్ జలగం తిరుపతి రావు, ఉపాధ్యక్షులుగా డాక్టర్ హనుమంతు రాములు, జయంతి కుమారి, కార్యదర్శిగా అమృత్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా నాగమోహన్ రావు, ప్రవీణ్‌కుమార్, లావణ్య, కోశాధికారిగా దేవీ సింగ్, అర్గనైజింగ్ సెక్రటరీగా సాయి కృష్ణ, పబ్లిసిటీ కార్యదర్శిగా సాయిలు, ఆఫీస్ కార్యదర్శిగా ఇక్బాల్, కల్చరల్ కార్యదర్శిగా వినయ్‌కుమార్, స్పోర్ట్స్ గేమ్స్ కార్యదర్శిగా గోపి, సభ్యులుగా నాగరాజు, గంగాధర్, చందర్, పావని తదితరులను ఎన్నుకున్నారు. నిజామాబాద్ జిల్లా జేఏసీ చైర్మన్‌గా అలుక కిషన్‌ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి తెలిపారు. డివిజన్ అధ్యక్షుడిగా దండు స్వామి, అసోసియేట్ అధ్యక్షుడిగా జగదీశ్‌తోపాటు పలువురిని ఎన్నుకున్నారు.

మండలంలోని బంజారా నాయకులు తెలంగాణ రాష్ట్ర ఫైనాన్షియల్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్‌ను నిజామాబాద్‌లోని పోలీస్ గెస్ట్‌హౌస్‌లో శనివారం కలిశారు. గిరిజన యువ నాయకులు ఆయనను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

- ఇందల్వాయి, అక్టోబర్ 5

జీవితంపై విరక్తితో ఒకరి ఆత్మహత్య

ధర్పల్లి, అక్టోబర్ 5 : మద్యానికి బానిసై జీవితంపై విరక్తితో పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో శనివారం చోటు చేసుకున్నది. ఎస్సై జాడి రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సీతాయిపేట్ గుడితండా నూతన జీపీకి చెందిన బాదావత్ నాందేవ్ (47) జీవితంపై విరక్తితో పురుగుల మందు తాగి, ఇంట్లో నిద్రించాడు. నాందేవ్ భార్య బాదావత్ జిన్ని సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా కొన ఊపిరితో ఉన్న నాందేవ్‌ను జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

స్నేహితుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

ఇందల్వాయి, అక్టోబర్ 5 : మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన దేవేందర్ గౌడ్ ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని 1992-93 బ్యాచ్ ఎస్సెస్సీ పూర్వ విద్యార్థులు శనివారం పరామర్శించి, రూ. 31,500 ఆర్థిక సాయం అందజేశారు.

అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి

బాధిత కుటుంబానికి డబ్బులు అందజేస్తున్న డాక్టర్ రమేశ్

పొతంగల్, అక్టోబర్ 5 : మండలంలోని పేద కుటుంబానికి చెందిన దువ్వ సురేశ్ పేగు సమస్యతో బాధపడుతున్నాడు. సామాజిక సేవాకర్త డాక్టర్ రమేశ్ తన వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేసి విరాళాలు సేకరించారు. మొత్తం రూ. 45,100 సమకూరగా... నిజామాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న బాధితుడికి శనివారం అందజేశారు. కార్యక్రమంలో సీతాలే రమేశ్, సుధాకర్ రెడ్డి, పంచరెడ్డి అనిల్, చిత్తరి అశోక్ పాల్గొన్నారు.

8న నాట్యప్రదర్శన

సుభాష్‌నగర్, అక్టోబర్ 5 : జిల్లాకేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో అందెల రవళి నాట్యాలయం ఆధ్వర్యంలో నాట్యోపాసన పేరుతో ఈనెల 8వ తేదీన నాట్యప్రదర్శన నిర్వహించనున్నట్లు నిర్వాహకురాలు అందెల రవళి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

జీజీహెచ్‌లో మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ ప్రతిమారాజ్

ఖలీల్‌వాడి, అక్టోబర్ 5 : జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో మహిళా శక్తి క్యాంటీన్‌ను డ్వాక్రా మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేశారు. క్యాంటీన్‌ను దవాఖాన సూపరింటెండెంట్ ప్రతిమారాజ్ ప్రారంభించారు. రాష్ట్రప్రభుత్వం మహిళా సాధికారత కోసం మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించిందని, అందులో భాగంగా క్యాంటీన్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు.

మహిళ‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

వినాయక్‌నగర్, అక్టోబర్ 5 : జిల్లాకేంద్రంలోని పూలాంగ్ చౌరస్తా వద్ద తన భర్తతో కలిసి రోడ్డు దాటుతుండగా ఓ మహిళను ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మహిళలకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోధన్ డిపో ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. బోధన్ ఏరియాకు చెందిన భార్యాభర్తలు పనుల నిమిత్తం శనివారం నిజామాబాద్‌కు వచ్చారు. పూలాంగ్ వద్ద వారు రోడ్డు దాటే క్రమంలో బస్సు మహిళను ఢీ కొట్టింది. దంపతులు బస్సును నిలిపివేసి డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా.. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ ప్రమాదంలో మహిళకు స్వల్పగాయం మాత్రమే కావడంతో పోలీసులు వారికి నచ్చజెప్పారు.

జిల్లాలో మరో మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషిచేస్తా..

- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్

కార్యక్రమంలో మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్

డిచ్‌పల్లి, అక్టోబర్ 5 : జిల్లాలో మరో మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషిచేస్తానని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. మండలంలోని సుద్దపల్లి శివారులో ఉన్న సీఎంసీలో దవాఖాన వైద్యుల కోసం నిర్మించిన క్వార్టర్స్‌ను ఆయన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాకేంద్రంలోని వైద్యకళాశాల మాదిరిగానే డిచ్‌పల్లిలో 2025 నాటికి మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం కృషిచేస్తామని, ఈ విషయమై రూరల్ ఎమ్మెల్యేతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడతామని అన్నారు. సీఎంసీలో ఉన్న స్టేడియాన్ని క్రీడల కోసం బాగు చేయించాలని నిర్వాహకులకు సూచించారు. సీఎస్ఐ చేపడుతున్న సామాజిక, సేవా కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, దవాఖాన అడ్మినిస్ట్రేటర్ విమల్ సుకుమార్, బిషప్ రుబేన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

9న మాదిగల నిరసన

వేల్పూర్, అక్టోబర్ 5: ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈనెల 9న జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కనుక ప్రమోద్ మాదిగ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపడుతామని చెప్పి నేటికీ అమలులోకి తీసుకురాలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయకుండానే డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తూ ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేస్తోందన్నారు. ఈనెల 15న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్, అన్ని అనుబంధ సంఘాల రాష్ట్ర సదస్సు నిర్వహించి ఉద్యమ కార్యాచరణను మందకృష్ణ మాదిగ ప్రకటిస్తారని అన్నారు. సమావేశంలో ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగం రాజేశ్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు బాలకిషన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

మానిక్‌బండార్‌లో సమస్యలపై నగర డిప్యూటీ కమిషనర్ ఆరా..

సమస్యలు తెలుసుకుంటున్న డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్

మాక్లూర్, అక్టోబర్5: మానిక్‌బండార్ గ్రామంలో శనివారం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్ పర్యటించారు. 2వ డివిజన్ కార్పొరేటర్ రాయిసింగ్‌లో కలిసి గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ నీరు రావడం లేదని, దోమల బెడద కారణంగా ప్రజలు రోగాల బారిన పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు.

హార్వెస్టర్ డ్రైవర్ అరెస్ట్

మోర్తాడ్, అక్టోబర్ 5: ఉప్లూర్ శివారులో శుక్రవారం హార్వెస్టర్ ఢీకొని చింత గణేశ్ అనే వ్యక్తి మృతి చెందిన కేసులో నిందితుడైనపశ్చిమ బెంగాల్‌కు చెందిన హార్వెస్టర్ డ్రైవర్ ఆగు కిరణ్‌కుమార్‌ను శనివారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ నవీన్‌కుమార్ తెలిపారు.

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఓటరు నమోదు దరఖాస్తులను విడుదల చేస్తున్న రాజారాం యాదవ్

ఆర్మూర్‌టౌన్, అక్టోబర్5: అదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజమాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు హక్కు కోసం డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ పేరును నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఓయూ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు, సిద్దార్థ డిగ్రీ కాలేజీ చైర్మన్ రాజారాం యాదవ్ కోరారు. పట్టణంలోని సిద్దార్థ డిగ్రీ కళాశాలలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఆయన హాజరై మాట్లాడుతూ నిరుద్యోగుల కోసం నిరంతరం పోరాటం చేసే వ్యక్తులను ఎన్నుకోవాలని సూచించారు. నవంబర్ 6వ తేదీ వరకు అర్హులైన గ్రాడ్యుయేట్లు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జర్నలిస్ట్‌ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, యాదవ సంఘం జిల్లా నాయకులు లింగం యాదవ్, సీవీఆర్ కాలేజ్ రెస్పాండెంట్ గిరిరాజ్, ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్, సిద్దార్థ డిగ్రీ కాలేజ్ డైరెక్టర్ నవీన్ యాదవ్, అడ్వకేట్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

బోధన్/ఆర్మూర్‌టౌన్, అక్టోబర్ 5: భారతీయ న్యాయ సంహిత చట్టాల్లోని ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని బోధన్ న్యాయస్థానం అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిదిరాల రాణి సూచించారు. బోధన్ న్యాయస్థానంలో చట్టాల అమలుపై పోలీసులకు శనివారం శిక్షణ శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్, పట్టణ, రూరల్ సీఐలు వెంకట నారాయణ, డి. విజయ్ బాబు, రుద్రూర్ సీఐ జయేశ్ రెడ్డితో పాటు ఎక్సైజ్, ఫారెస్ట్ అధికారులు, కోర్టు కానిస్టేబుళ్లు ఉన్నారు.

ఆర్మూర్ పట్టణంలోని కోర్టు సముదాయంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.రామకృష్ణ, ఖాందేశ్ శ్రీనివాస్ అధ్యక్షతన నూతన చట్టాలపై పోలీసులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి, భీమ్‌గల్ సీఐ నవీన్ కుమార్, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ గ్రామసభలు

బట్టాపూర్‌లో మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకటేశ్వర్లు

ఏర్గట్ల, అక్టోబర్5: ఉపాధిహామీ సామాజిక తనిఖీ గ్రామసభలను శనివారం నిర్వహించారు. ఏర్గట్లతోపాటు మండలంలోని బట్టాపూర్, తొర్తి గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఎంపీడీవో వెంకటేశ్వర్లు అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులు, కూలీల సంఖ్య, వారికి అందిన డబ్బుల వివరాలు చదివి వినిపించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవోతోపాటు, ఏపీవో వెంకటేశ్, డీఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

గర్భస్థ శిశువు మృతి

- వైద్యుల నిర్లక్ష్యంతోనే అని బంధువుల ఆందోళన

ఆర్మూర్‌టౌన్, అక్టోబర్5: వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మృతి చెందిందని పేర్కొంటూ ఆర్మూర్ ఏరియా ప్రభుత్వ దవాఖాన ఎదుట బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు శనివారం ఆందోళన చేపట్టారు. వైద్యులతో వాగ్వాదానికి దిగారు. సిరికొండ మండలం రూప్లా తండాకు చెందిన గర్భిణి బాదవత్ మంజుల రెండో కాన్పు కోసం ఆర్మూర్ ప్రభుత్వ దవాఖానలో ప్రతి నెలా పరీక్షలు చేయించుకుంటోంది. డెలివరీ తేదీ కావడంతో శనివారం గర్భిణి ఓ ప్రైవేటు స్కానింగ్ సెంటర్‌లో పరీక్ష చేయించుకొని రిపోర్టు తీసుకొని ఆర్మూర్‌లోని ప్రభుత్వ దవాఖానకు వచ్చింది. శిశువు గుండె బలహీనంగా ఉందని వైద్యురాలు తెలియజేశారు. దీంతో వారు ప్రైవేట్ దవాఖానకు వెళ్లి చూపించగా గర్భంలోనే శిశువు మృతి చెంది ఉందని చెప్పారు. ఆందోళనకు గురైన ఆమె బంధువులు ఆర్మూర్ ఏరియా దవాఖానకు తరలివచ్చి వైద్యులను నిలదీశారు. గర్భంలోనే శిశువు మృతి చెంది మూడు రోజులైనా విషయాన్ని ఎందుకు చెప్పలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు దవాఖానకు చేరుకొని బాధితురాలి బంధువులను సముదాయించారు. మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

సంక్షిప్తంగా..

- **ఐడీకార్డులు ధరించాలి-** ఆర్మూర్‌టౌన్, అక్టోబర్5: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత అధికారులు, సిబ్బంది యూనిఫామ్, ఐడీ కార్డులు ధరించాలని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందికి యూనిఫామ్, ఐడీ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.
- **ప్రత్యంగిరా మాతకు క్షీరాభిషేకం -** మోర్తాడ్, అక్టోబర్ 5: శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చౌట్‌పల్లి కోటిలింగేశ్వర క్షేత్రంలోని అపరాజిత ప్రత్యంగిరా అమ్మవారికి శనివారం క్షీరాభిషేకం చేశారు. ఈనెల 12 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని భక్తులు హాజరు కావాలని వేదపండితుడు గంగాప్రసాద్ దీక్షిత్ కోరారు.
- **డీజే సీజ్ -**వేల్పూర్, అక్టోబర్ 5: అనుమతులు లేకుండా మండలా